క్లుప్తంగా

'రాహుల్‌పై అనర్హత వేటు దుర్మార్గమే'

ఖలీల్‌వాడి : రాహుల్ గాంధీపై పార్లమెంట్ సెక్రటేరియట్‌కు రాకుండా అనర్హత వేటు వేయటం ప్రజాస్వామ్యాన్ని గొంతు నొక్కడమేనని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న పేర్కొన్నారు. శనివారం రాహుల్‌గాంధీపై అనర్హత వేటును రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ కోటగల్లిలోని శ్రామిక భవన్‌లో మాట్లాడారు. సమావేశంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నగర కార్యదర్శి ధాకర్, డివిజన్ నాయకులు సాయిగౌడ్ పాల్గొన్నారు.

'ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలి'

ఖలీల్‌వాడి : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన జిల్లా వైఎస్సార్‌టీపీ అధ్యక్షులు, నియోజక వర్గ కోఆర్డినేటర్స్‌లతో రాజకీయ కార్యచరణ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో జరిగిన ఈ సమావేశం జిల్లా పరిశీలకులు, రాజకీయ కార్యాచరణ కమిటీ సభ్యులు గట్టు రామచంద్ర రావు సమక్షంలో నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి వైఎస్సార్ టీపీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాజకీయ కార్యాచరణ కమిటీ సభ్యులు నీలం రమేశ్, రాష్ట్ర అధికార ప్రతినిధి, బోధన్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బోయిన్‌పల్లి సత్యవతి, నిజామాబాద్ అధ్యక్షులు గౌతంప్రసాద్ నింబూరి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం రమేష్ తదితరులు ఉన్నారు.

ఇందూరు తిరుమలను దర్శించుకున్న అధికారులు



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ మార్కెటింగ్‌శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ శనివారం దర్శించుకున్నారు. వేదపండితులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. నిజామాబాద్ మార్కెట్‌కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ వెంకటేశం, గ్రేడ్–2 సెక్రటరీ విజయ్‌కిషోర్ తదితరులున్నారు.

సంతకు పూర్తయిన వేలం



డిచ్‌పల్లి : మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు సంత వసూళ్ల కు శనివారం వేలంపాట నిర్వహించారు. సర్పంచ్ బి.నర్సయ్య, ఎంపీవో నిట్టు కిషన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో వార్డు మెంబర్ ఎడ్ల చిన్నబాలు అత్యధికంగా రూ.45,500లు పాడి కాంట్రాక్టు దక్కించుకున్నారు.డిపాజిట్ కింద రూ.10వేలు వసూలు చేశారు. అనంతరం బాలుకు కాంట్రాక్టు పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజలింగం, సొసైటీ వైస్ చైర్మన్ బోధునం నవీన్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, వీడీసీ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

డిచ్‌పల్లి : మండలంలోని అమృతాపూర్ క్యాంప్‌లో నూతనంగా నిర్మించిన అమృతరామాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న విగ్రహప్రతిష్ఠాపనోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఆలయ ప్రధానార్చకులు కులకర్ణి కృష్ణతేజ శర్మ బృందం ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరమహంస పరివ్రాజక బాలయోగి మంగి రాములు మహారాజ్ పాల్గొన్నారు. ఆలయంలో శ్రీసీతారామ లక్ష్మణ, ఆంజనేయ, నవగ్రహ దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ కులాచారి లత నర్సింగరావు, జెడ్పీటీసీ దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, సభ్యులు అన్నదానం చేశారు.

పోషణ పక్షంపై అంగన్‌వాడీలకు శిక్షణ



సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు పోషణ పక్షం కార్యక్రమంపై ఒకరోజు శిక్షణ సమావేశం శనివారం నిర్వహించారు. భీంగల్ ఏసీడీపీవో స్వర్ణలత మాట్లాడుతూ వచ్చే నెల 4వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏఏ కార్యక్రమాలు ఎలా నిర్వహించాలో వివరించారు. చేపట్టిన కార్యక్రమాల వివరాలను ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. సమావేశంలో సూపర్‌వైజర్లు ప్రియదర్శిని, విజయరాణి, 71 మంది అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మురుగు వెళ్లే దారేదీ..?

- మహాలక్ష్మీనగర్‌లో అధ్వానంగా మురికి కాలువలు
- డ్రైయినేజీ కట్టినా ఉపయోగం లేని వైనం
- దోమలతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు



మహాలక్ష్మీనగర్‌లో మెయిన్‌రోడ్డు పక్కన అస్తవ్యస్తంగా ఉన్న డ్రైయినేజీ

నిజామాబాద్‌సిటీ : కురిసిన వర్షాలకు నీళ్ల రోడ్డుపై నిల్వకుండా నిర్మించిన డ్రైయినేజీలో చెత్త పేరుకుపోతున్న పూడిక తీసేనాథుడే కరువయ్యారు. డ్రైయినేజీలో చెత్త తొలగించకపోవటంతో మురుగునీరు పారకుండా వాటిపై దోమలు వృద్ధి చెంది వ్యాపారులకు, స్థానికులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. డ్రైయినేజీలో పూడిక తీయాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపిన పట్టించుకోవటంలేదని వ్యాపారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మహాలక్ష్మీనగర్‌లో హైదరాబాద్‌రోడ్డు హైవేరోడ్డు పక్కన ఆరునెలల క్రితం వర్షం నీరు, ఇళ్లలో నుంచి వచ్చే మురుగు నీరు పారేందుకు ఓ పెద్ద డ్రైయినేజీ నిర్మించారు. అయితే ఈ డ్రైయినేజీలో ఇటీవల చెత్త బాగా పేరుకుపోయి ఎక్కడి మురుగునీరు అక్కడే నిలిచి ఉంది. దీనిపై దోమలు వృద్ధి చెంది సాయంత్రం వేళలో డ్రైయినేజీ పక్కన ఉన్న వ్యాపారస్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. షాప్‌కు వచ్చే వినియోగదారులు ఇవేమీ దోమలు బాబోయ్ అంటూ అక్కడ ఒక్కక్షణం ఉండలేకపోతున్నారు. డ్రైయినేజీ నిర్మించినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కసారి డ్రైయినేజీను శుభ్రపర్చలేదని వ్యాపారులు వాపోతున్నారు. డ్రైయినేజీలో మురుగునీరు ముందుకు పారకుండా అడ్డంగా చెత్తను వెంటనే తొలగించాలని పలువురు వ్యాపారులు అధికారులను కోరుతున్నారు.

దోమలతో పరేషాన్..



షాప్ పక్కన డ్రైయినేజీలో చెత్తను తొలగించాలని ఇటు వైపు వచ్చే మున్సిపల్ సిబ్బందికి పలుమార్లు తెలిపిన పట్టించుకోవటంలేదు. రోడ్డుపై వర్షం నీళ్ల నిల్వకుండా దీనిని నిర్మించారు. కాని ఇందులో పేరుకుపోతున్న చెత్తతో నీళ్ల పారకుండా నిల్వ ఉంటున్నాయి. అటువంటప్పుడు డ్రైయినేజీ నిర్మించి ఏం లాభం.

–భాస్కర్‌రెడ్డి, వ్యాపారి

పనిచేసుకోలేక పోతున్నాం..



డ్రైయినేజీ ఓపెన్ ఉండటంతో దోమలు కుడుతుండటంతో పని చేసుకోలేక పోతున్నాం. సాయంత్రం వేళలో దోమల బెడద మరింత ఎక్కువగా ఉంటోంది. దోమలతో జ్వరాలు వచ్చిన రోజులు ఉన్నాయి. కావున మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి.

–రాము, మోటార్ మెకానిక్

బీజేపీ మహాధర్నాలో జిల్లా నాయకులు



ధర్నాలో పాల్గొన్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్ : హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన మా నౌకరీలు మాగ్గావాలే మహాధర్నా కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని సీఎం కేసీఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. టీఎస్‌పీఎస్‌పీ ప్రశ్నాపత్రం లీకేజీ విషయంలో సీఎం ఎలాంటి ప్రకటన చేయకపోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కల్వకుంట్ల కవిత మీద ఉన్న శ్రద్ధ.. నిరుద్యోగుల మీద లేదని, పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి వెంటనే తొలగించాలని, కల్వకుంట్ల కాందాన్ మొత్తం రోడ్డు మీదికి వచ్చే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ధర్నాలో నాయకులు నాగోల్ల లక్ష్మీనారాయణ, రోషన్‌లాల్ బోరా, వినోద్‌రెడ్డి, ఆనంద్, పవన్, భాస్కర్, అంతరెడ్డి హరీష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సురేష్, ఆశిష్ ఉన్నారు.

నర్సింగ్‌పల్లిలో క్యాన్సర్ నిర్ధారణ శిబిరం



మహిళలకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని నర్సింగ్‌పల్లిలోని ఇందూరు తిరుమల దేవస్థానం ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్, మాపల్లె చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మల్లారెడ్డి క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ప్రాజెక్ట్ చైర్మన్‌గా డాక్టర్లు భూమారెడ్డి, అరుణ వనం వ్యవహరించగా, మల్లారెడ్డి ఆస్పత్రి తరపున క్యాన్సర్ వైద్య నిపుణులు హిమాని, మంజరి, ఆరాధన మహిళలను పరీక్షించారు. క్లబ్ అధ్యక్షుడు సూర్యప్రకాష్, దేవిదాస్, రంజిత్‌సింగ్, గంజి రమేష్, రాంప్రసాద్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన రెవెన్యూ ఉద్యోగులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు

సుభాష్‌నగర్ : రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై కలెక్టరేట్‌లో రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని రెవెన్యూ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రమణ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. వీఆర్‌ఏలు పేస్కేల్, వారసత్వపు హక్కు తదితర సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వీఆర్‌ఏ పే స్కేల్‌తో పాటు ఇతర సమస్యలన్నింటిని అతి త్వరలోనే సీఎం కేసీఆర్ వద్దకు తీసుకెళ్లి పరిష్కారం చూపుతానని హామి నిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కుమార్, నాయకులు రామకృష్ణ, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కుమార్, వీఆర్‌ఏల రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షుడు దయాసాగర్, తహశీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు , ఇతర జిల్లాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పునాదులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

ధర్పల్లి (ఇందల్వాయి) : పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటామని, కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఇందల్వాయి మండలంలో శనివారం ఆయన పర్యటించారు. ఇందల్వాయి– ధర్పల్లి ప్రధాన రహదారి అభివృద్ధిలో భాగంగా తీర్మాన్‌పల్లి గ్రామం నుండి అన్సాన్‌పల్లి గ్రామం వరకు ఆర్‌అండ్‌బీ నిధులతో రూ. 7.20 కోట్లతో చేపడుతున్న రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నల్లవెల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో గౌరారంలోరూ.16.88 లక్షలతో నిర్మించిన ఎరువుల గిడ్డంగిని ప్రారంభించారు. అనంతరం సిర్నాపల్లి మున్నూరు కాపు సంఘంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీపీ రమేశ్ నాయక్ జెడ్పీటీసీలు బాజిరెడ్డి జగన్, గడ్డం సుమనారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారు మోహన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీఆర్‌ఎస్ నేతలపై సీబీఐ, ఈడీ పేరుతో దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చెలివెరి దాసు, వైస్ ఎంపీపీ అంజయ్య, వివిధ గ్రామాల స ర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రామయ్య తలంబ్రాల కోసం బుకింగ్‌లు



ధర్పల్లి : శ్రీరామనవమి సందర్భంగా ఆర్టీసీ భద్రాద్రి సీతారామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలను ఆర్టీసీ కార్గో పార్శిల్ ద్వారా భక్తులకు అందజేస్తోంది. ధర్పల్లి మండల కేంద్రంలో శనివారం ఆర్టీసీ అధికారులు రూ.116 చెల్లించిన వారి వివరాలను నమోదు చేసుకున్నారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో తలంబ్రాలను బుకింగ్ చేసుకున్నారు. ఆర్టీసీ కంట్రోలర్ గంగాధర్ తదితరులున్నారు.

బదిలీపై వెళ్తున్న సిబ్బందికి సన్మానం



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మోపాల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న సిబ్బందికి ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో శనివారం స్టేషన్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఎస్సై మహేష్ మాట్లాడుతూ కార్తీక్ కుమార్, బాలకృష్ణ, లక్ష్మణ్, సుదర్శన్, సుహాసిని ఐదేళ్లపాటు మోపాల్‌లో విధులు నిర్వర్తించారని తెలిపారు. ఏఎస్‌ఐలు దయాల్‌సింగ్, రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుల కోసం ఉద్యమిస్తాం



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్ : జిల్లాలో హిందువులపై దాడులు పెరిగిపోయాయని, బాధితులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు కదం అనిల్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం అదనపు కలెక్టర్ చిత్రామిశ్రకు వినతిపత్రం అందజేశారు. నవీపేట్ మండలం రాంపూర్‌లోని ఎల్‌కే ఫారంలో గౌతంరాజు ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీ పెడితే, బీఆర్‌ఎస్‌కు చెందిన ప్రవీణ్ దుర్భాషలాడుతూ గౌతం రాజుతోపాటు ఆయన తండ్రిపై దాడికి పాల్పడ్డాడన్నారు. ఆర్మూర్‌లో బీటెక్ చదువుతున్న విశాల్‌ను ఓ మతానికి చెందిన వారు దాడి చేశారని, దాడికి పాల్పడిన వారిని శిక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హిందూవాహిని, హిందూ ఐక్యవేదిక, బీజేపీ దళిత మోర్చా, ఐటీ సెల్ ప్రతినిధులు హనీష్ రాజ్, సురేష్, దాత్రిక రమేష్, శివప్రసాద్, నరేష్ గౌడ్, ప్రముఖ్ ప్రసాద్, పంచరెడ్డి శ్రీధర్, బినయ్, గజానన్, గంగాధర్ పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న జీపీలు



మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కులాస్‌పూర్ జీపీ సభ్యులు



అవార్డు అందుకుంటున్న అర్గుల్ పాలకవర్గం



శ్రీనగర్ జీపీ పాలకవర్గం..

మోపాల్/జక్రాన్‌పల్లి: దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ కింద జిల్లా స్థాయిలో ఉత్తమ జీపీలను ఎంపిక చేశారు. ఇందులో మోపాల్ మండలం కులాస్‌పూర్ జీపీకి ఉత్తమ పంచాయతీగా ఎంపిక చేసి మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం కొత్త కలెక్టరేట్‌లో అవార్డును అందజేశారు. జక్రాన్‌పల్లిలోని అర్గుల్‌కు పచ్చదనం పరిశుభ్రతలో మొదటిస్థానం, సుపరిపాలనలో మునిపల్లి మొదటి స్థానంలో నిలిచాయి. అర్గుల్, మునిపల్లి జీపీ సభ్యులకు అవార్డులను అందజేశారు. అర్గుల్, మునిపల్లి సర్పంచ్‌లు గోర్త పద్మ, సాయరెడ్డి, ఉపసర్పంచ్‌లు గోర్త రాజేందర్, సాయన్న, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, జీపీ కార్యదర్శి రాజేశ్వర్, పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీనగర్‌కు అవార్డు

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ మండలం శ్రీనగర్ గ్రామానికి పచ్చదనం పరిశుభ్రత విభాగం కింద అవార్డు దక్కింది. మంత్రి ప్రశాంత్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శ్రీనగర్ సర్పంచ్ ఉమ్మెడ సురేందర్, గ్రామ పారిశుధ్య కార్మికులకు ప్రధానం చేశారు.

కలిగోట్ చెక్ డ్యాం పరిశీలన


జక్రాన్‌పల్లి : మండలంలోని కలిగోట్, చింతలూర్ గ్రామాల మధ్య నిర్మించిన చెక్ డ్యాంను శనివారం మంత్రి ప్రశాంత్‌రెడ్డి పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 21వ ప్యాకేజీలో భాగంగా పైప్‌లైన్ ద్వారా చెక్ డ్యాంకు నీటిని తరలించనున్నారు. ఇటీవల అధికారులు చెక్ డ్యాంకు నీటి తరలింపు కోసం ట్రయల్ రన్ నిర్వహించారు. ఇబ్బందుల్లేకుండా పని పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. కలిగోట్ సర్పంచ్ చేతన విజయ్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

మాలమహానాడు సదస్సుకు జిల్లా నాయకులు



నిజామాబాద్‌నాగారం/డిచ్‌పల్లి : ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరణ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సదస్సుకు జిల్లా నుంచి మాలమహానాడు నాయకులు తరలి వెళ్లారు. శనివారం మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు ఆధ్వర్యంలో , జిల్లా కోశాధికారి నీలగిరాజు, ఉపాధ్యక్షులు తర్ల రమేష్, అశోక్, భాగ్యవన్, మిర్జాపూర్ సాయన్న, మహిళ అధ్యక్షులు మాధవి, నగర అధ్యక్ష, కార్యదర్శిలు ధన్‌రాజ్, గంగాధర్ తదితరులు వెళ్లినవారిలో ఉన్నారు.

బల్దియాలో స.హ. చట్టం బోర్డు



నిజామాబాద్ నాగారం : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ఎట్టకేలకు సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేశారు. ఈ విషయమై ఈ ఏడాది జనవరిలో 'సాక్షి' లో కథనం కూడా ప్రచురితమైంది. చివరకు అధికారులు స్పందించి బోర్డు ఏర్పాటు చేశారు.

జానకంపేటలో హనుమాన్ శోభాయాత్ర

ఎడపల్లి(బోధన్) : ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో హనుమాన్ స్వాములు మండల భిక్ష సందర్భంగా హనుమాన్ స్వాములు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఎంపీటీసీ మంద సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.





జానకంపేటలో నృత్యాలు చేస్తున్న హనుమాన్ స్వాములు, శోభాయాత్ర దృశ్యం

జీజీహెచ్‌లో చలివేంద్రం కోసం వినతి

నిజామాబాద్‌నాగారం : వేసవి కాలంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జీజీహెచ్‌లో చలివేంద్రంను ఏర్పాటు చేయాలని శనివారం బహుజన జాగృతి అధ్యక్షులు బండారి రాములు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధికారులు, మండల అధికారులు పట్టణంలో, మండల, గ్రామ ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాలను ఏర్పాటుచేయాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,800	వెండి (కిలో)	71,200
22 క్యారెట్స్	54,205	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	క్యాప్సికం	50	70
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	60
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	230
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్–1– జాక్ వైక్ చాప్టర్–4 – 10.15,4.10
బలగం –1.20,7.30
ఆరెంజ్(తెలుగు)–10.20
స్క్రీన్–2– ఆరెంజ్–తెలుగు–10.30,7.30
జాక్ వైక్ చాప్టర్–4 –1.20,10.25
రంగమార్తాండ–4.30
స్క్రీన్–3– దాస్ కా దమ్కీ – 10.30, 1.30, 4.30, 7.30,10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1– జాన్ విక్ చాప్టర్–4(తెలుగు),12.00
జాన్ విక్ చాప్టర్–4(ఇంగ్లీష్),3.30,7.00,10.30
స్క్రీన్–2 – రంగమార్తాండ–12.05
దాస్ కా దమ్కీ–3.20 ,10.00
జాన్ విక్ చాప్టర్–4 (తెలుగు)–6.30
స్క్రీన్–3– కోస్టి –(తెలుగు)–10.20,1.20
గీతసాక్షిగా –(తెలుగు),4.05
రంగమార్తాండ –(తెలుగు)7.00,10.15
స్క్రీన్–4– తు జాతి మే మక్కర్(హిందీ),1.05
బలగం–(తెలుగు),4.35,10.20
ఫజామ్..ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్,7.25

దేవి – దాస్ కా దమ్కీ
నటరాజ్ – కోస్టి (తెలుగు)
లలితామహల్ – రంగమార్తాండ
విజయ్ – బలగం

సంక్షిప్తం

అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



సిరికొండ : విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ గణిత పోటీలలో సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి అవార్డులు సాధించారు. జిల్లా కేంద్రంలో గల న్యూఅంబేడ్కర్ భవన్‌లో శనివారం విశ్వం ఎడ్యుటెక్ ప్రాంతీయ సమన్వయ అధికారి మారుతి విద్యార్థులకు జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమంలో గంగారెడ్డి, సంస్థ ప్రతినిధులు వినాయక్, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

దోపిడీ లేని సమాజం కోసం పోరాడాలి

నిజామాబాద్ అర్బన్ : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలొదిలిన భగత్ సింగ్, రాజు గురు, సుగుదేవ్ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎస్సీ హాస్టల్లో భగత్‌సింగ్, రాజుగురు, సుఖ్‌దేవ్ వర్ధంతి నిర్వహించారు. పీడీఎస్‌యూ నాయకులు దేవిక, బాబూరావు తదితరులున్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



నిజామాబాద్ నాగారం : ప్రధాని మోదీని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కులం పేరుతో దూషించడాన్ని నిరసిస్తూ గాండ్ల తేలికుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇందల్‌వాయి కిషన్ మాట్లాడుతూ, రాజకీ య లబ్ధికోసం ప్రధానినే కాకుండా మోదీలు దొంగలని బహిరంగ సభలో దూషించడాన్ని తాము ఖండిస్తున్నట్లు తెలిపారు. నాయకులు గంగాధర్, గాండ్ల లక్ష్మణ్, భూమయ్య, బానుప్రసాద్, నగర అధ్యక్షులు శివకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని ముదక్‌పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్ష రాస్తున్న 48 మంది విద్యార్థులకు కాల్పోల్ ప్రైమరీ హెచ్‌ఎం రాము, ఉపాధ్యాయురాలు స్వప్న పరీక్ష సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం పోశన్న, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నరాల సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్యాడ్, పెన్నులు, పెన్సిల్, షార్పనర్, పౌచ్, ఇతరత్ర సామగ్రి అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, వివేకానంద, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌పై చర్యలను ఖండిస్తున్నాం..



సిరికొండ : ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గమైన చర్య అని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూషణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో శనివారం ఆయన మాటాడారు. గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ లింబాద్రి, భానుచందర్, అఖిల్ ఉన్నారు.